
RNI.No. TELTEL/2010/32434

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 355 | గురువారం 9 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



# ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్, హరీశ్... కేసీఆర్‌తో భేటీ

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు భేటీ అయ్యారు. ఈరోజు(బుధవారం) ఉదయం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు చేరుకున్న మాజీ మంత్రులు.. కేసీఆర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్లీనరీ నిర్వహించడంపై ప్రధానంగా చర్చించారు. ఏప్రిల్ 27న ప్లీనరీ లేదా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే యోచనలో గులాబీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్లీనరీ లేదా జనరల్ బాడీ పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు సమాచారం.

2

# ట్రంప్ సంచలన నిర్ణయం..



## ఇరాన్‌పై 2 వారాల పాటు దాడుల నిలిపివేత..

ఇరాన్ యుద్ధాన్ని రెండు వారాల పాటు నిలిపేసిన ట్రంప్

హార్ముజ్ జలసంధిని తెరిస్తేనే ఈ వెసులుబాటు ఉంటుందని వెల్లడి

పాకిస్థాన్ కోరడంతోనే ఈ ప్రతిపాదనకు అంగీకరించా

పేజీ 8



పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధానికి బ్రేకులు పడ్డాయి. హార్మ్యూజ్ జల సంధిని మంగళశారంలోగా తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడుల చేస్తామంటూ హెచ్చరించిన ట్రంప్.. గడువు ముగియ డానికి రెండు గంటల ముందు కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ంతో మెత్తబడ్డ ట్రంప్.. 'హార్ముజ్ జలసంధి'ని తక్షణమే తెరిస్తేనే ఈ వెసులుబాటు ఉంటుందని మెలిక పెట్టారు.



## రైతుల హక్కులకు భంగం వాటిల్లితే సహించబోం..

హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈరోజు (బుధవారం) అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదం లో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు.

2

### రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన

# గులాంగిరి చేస్తోంది: కవిత



దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత (ఖుుజఅ్ర్షఖు) విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయప డుతున్నారని సెటైర్లు గుప్పించారు.

2

### అసెంబ్లీ ఎన్నికల తర్వాత

# తెలంగాణపై ఫోకస్: ఎంపీ లక్ష్మణ్

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు.వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు.

2





## తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులకు గుడ్ న్యూస్.. భారీగా ప్రత్యేక రైళ్లు

విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యాయి. వారికి వేసవి సెలవులు ప్రకటించేశారు. దీంతో తల్లిదండ్రులతో కలిసి వారంతా ఊర్లకు ప్రయాణం అవుతున్నారు. అలాగే పెళ్లిళ్ల సీజన్ కూడా కావడంతో రవాణా వాహనాలు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.

2

## తెలంగాణ భవన్ ముట్టడికి ఉద్యమకారుల జేఏసీ యత్నం.. ఉద్రిక్తత

హైదరాబాద్,

తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ముట్టడించారు. తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వారు ఆందోళనకు దిగారు. పలువురు ఉద్యమ కారులు తెలంగాణ భవన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిం చారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకు కున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసు కుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు బలగాలను అక్కడికి తరలించారు పోలీసులు.పోలీసుల తీరుపై ఉద్యమకా రుల జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదంటూ తెలంగాణ భవన్ వద్ద ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ఆందోళన చేశారు. ఉద్యమకారుల ఆందో ళనతో తెలంగాణ భవన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

2



## ఐపీఎస్‌లను బెదిరించి చీకటి జీవోలు తెచ్చారు.. కేసీఆర్‌పై ఎంపీ చామల ధ్వజం

### నామినేషన్ దాఖలు.. సీఎం

# మమత ఎమోషనల్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థిగా భవానిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన నామినేషన్‌ను దాఖలు చేశారు. అంతకుముందు, కాళీఘా ట్‌లోని తన నివాసం నుంచి అలీపూర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్ షో నిర్వహించారు. నామినేషన్ పత్రాలు సమర్పి ంచిన తర్వాత దీదీ.. భవానిపూర్ నియోజకవర్గంతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఎమోషనల్ అయ్యారు. "నేను ఇక్కడే, భవానిపూర్‌లోనే పుట్టి పెరిగాను. నా జీవితంలో ప్రతీదీ ఇక్కడి నుంచి మొదలైంది" అని మమత అన్నారు. భవానిపూర్ తోపాటు, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 294 స్థానాల్లోని తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆమె బావోద్వేగంతో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాల నుండి అనేక పేర్లను తొలగించారని, అందులో అవకతవకలు జరిగాయని బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. "ఓటర్ల జాబితాల నుంచి ఇన్ని పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటర్ల జాబితాలను ఎందుకు స్తంభింపజేశారో నాకు అర్థం కావడం లేదు. దీనిపై మేము మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామం" అని బెనర్జీ అన్నారు.



# ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్, హరీశ్.. . కేసీఆర్‌తో భేటీ



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు భేటీ అయ్యారు. ఈరోజు(బుధవారం) ఉదయం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు చేరుకున్న మాజీ మంత్రులు.. కేసీఆర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్లీనరీ నిర్వహించడంపై ప్రధానంగా చర్చించారు. ఏప్రిల్ 27న ప్లీనరీ లేదా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే యోచనలో గులాబీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్లీనరీ లేదా జనరల్ బాడీ పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు సమాచారం. కేసీఆర్‌తో భేటీ అనంతరం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.కాంగ్రెస్ సీనియర్ నేత, జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీలో చేరికపై కూడా నేటితో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కేసీఆర్‌తో భేటీ అనంతరం జీవన్ రెడ్డిని మాజీ మంత్రి కేటీఆర్ కలవనున్నారు. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి కేటీఆర్ స్వయంగా ఆహ్వానించనున్నట్లు సమాచారం. ఆపై కేసీఆర్‌తో జీవన్ రెడ్డి సమావేశం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత వారం రోజులుగా మాజీ మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈరోజు ఉదయమే ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ భేటీ అయి చర్చించారు.

# ట్రంప్ సంచలన నిర్ణయం..

### ఇరాన్‌పై 2 వారాల పాటు దాడుల నిలిపివేత..

### ఇరాన్ యుద్ధాన్ని రెండు వారాలపాటు నిలిపేసిన ట్రంప్

### హోర్ముజ్ జలసంధిని తెరిస్తేనే ఈ వెసులుబాటు ఉంటుందని వెల్లడి

### పాకిస్థాన్ కోరడంతోనే ఈ ప్రతిపాదనకు అంగీకరించా



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధానికి బ్రేకులు పడ్డాయి. హోర్ముజ్ జల సంధిని మంగళశారంలోగా తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడుల చేస్తామంటూ హెచ్చరించిన ట్రంప్.. గడువు ముగియ డానికి రెండు గంటల ముందు కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ంతో మెత్తబడ్డ ట్రంప్.. 'హోర్ముజ్ జలసంధి'ని తక్షణమే తెరిస్తేనే ఈ వెసులుబాటు ఉంటుందని మెలిక పెట్టారు. మరోవైపు ఇరాన్ కూడా ట్రంప్ ప్రతిపాదనకు అంగీకరించింది. అమెరికా, ఇరాన్ యుద్ధంలో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. ఈ రాత్రికే మీ నాగరికతను రాతి యుగంలోకి నెట్టేస్తామని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చివరి నిమిషంలో తన మనసు మార్చుకున్నారు. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు నిలిపి వేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అయితే ప్రపంచ చమురు రవాణాలో ఎంతో కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తక్షణం తెరిస్తేనే ఈ 'కాల్పుల విరమణ' అమల్లో ఉంటుందని ఆయన షరతును విధించారు. ట్రంప్ ప్రతిపాదన పట్ల ఇరాన్ కూడా సానుకూలంగా స్పందించింది. దీంతో ప్రపంచ దేశాలన్నీ ఊపిరి పీల్చుకున్నాయి.

### పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో వెనక్కి తగ్గిన ట్రంప్..!

పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా వెల్లడించారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌లతో జరిపిన చర్చల అనంతరం.. వారి అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌ను ధ్వంసం చేసేందుకు వెళ్తున్న బలగాలను ప్రస్తుతానికి నిలిపేస్తున్నాను. అయితే హోర్ముజ్ జలసంధి గుండా సురక్షితమైన రాకపోకలకు ఇరాన్ తక్షణమే అంగీకరించాలి ఇప్పటికే తాము నిర్దేశించుకున్న సైనిక లక్ష్యాలన్నింటినీ చేరుకున్నామని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నుంచి తమకు 10 పాయింట్ల ప్రతిపాదన అందిందని, అది చర్చలకు సరైన ప్రాతిపదికగా భావిస్తున్నామన్నారు. గతంలో ఇరు దేశాల మధ్య ఉన్న అనేక వివాదాస్పద అంశాలపై ఒక అంగీకారం కుదిరిందని.. ఈ రెండు వారాల విరామం ఆ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతుల హక్కులకు భంగం వాటిల్లితే సహించబోం..

### హైడ్రాకు మంద కృష్ణ మాదిగ వార్నింగ్

సంగారెడ్డి జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈరోజు (బుధవారం) అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు.ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే ఆంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులకు గుడ్ న్యూస్.. భారీగా ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యాయి. వారికి వేసవి సెలవులు ప్రకటించేశారు. దీంతో తల్లిదండ్రులతో కలిసి వారంతా ఊర్లకు ప్రయాణం అవుతున్నారు. అలాగే పెళ్లిళ్ల సీజన్ కూడా కావడంతో రవాణా వాహనాలు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. రైళ్లలో సైతం రెండు నెలల క్రితమే బర్త్‌లన్ని నిండిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాలు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదగా పలు ప్రత్యేక రైల్వే సర్వీసులను నడుపుతున్నట్లు ప్రకటించింది. అలాగే కొన్ని రైల్వే సర్వీసులను పొడిగించినట్లు వివరించింది. ఈ ప్రత్యేక రైళ్లతోపాటు పొడిగించిన రైల్వే సర్వీస్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

### ఏ ఏ మార్గాల్లో ఈ రైళ్లు నడుస్తాయంటే..?

చర్లపల్లి-తిరుచానూరు, తిరుపతి-అకోలా, కాచిగూడ-తిరుచానూరు, తిరుపతి- చర్లపల్లి, నాందేడ్-తిరుచానూరు, చర్లపల్లి-తిరుచానూరు, సికింద్రాబాద్-అనకాపల్లి, తిరుపతి-నరసాపూర్, నాందేడ్-ధర్మవరం, చర్లపల్లి-నరసాపూర్, కాకినాడ టౌన్- లింగంపల్లి,



లింగంపల్లి-కాకినాడ టౌన్, చర్లపల్లి-కాకినాడ టౌన్, జల్నా-తిరుచానూర్, చర్లపల్లి-అనకాపల్లి, సికింద్రాబాద్-అనకాపల్లి, కాకినాడ టౌన్- మైసూర్, చర్లపల్లి- భువనేశ్వర్ న్యూ, తిరుపతి-పందార్‌పూర్, హైదరాబాద్-బెళగావి మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతుంది.

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత (ఖుజఉ్ష్ఘు) విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.

### కొత్త రాజకీయాలను పరిచయం చేస్తా..

రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు.

### ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తా..

ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

# ఐఏఎస్‌లను బెదిరించి చీకటి జీవోలు తెచ్చారు.. కేసీఆర్‌పై ఎంపీ చామల ధ్వజం

హైదరాబాద్,

:కేసీఆర్ హయాంలోని పదేళ్లు తెలంగాణను దోచుకున్నారని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి (వీూ జష్ఘుఝశ్రీ ఖఱఱతీఖఅ ఖబఝతీ =వ౹౹౹) ధ్వజమెత్తారు. ఎప్పటికీ బీఆర్ఎస్ ఓడిపోదని తమ మామ ముఖ్యమంత్రిగా ఉంటారని మాజీ మంత్రి హరీశ్‌రావు కలలు కన్నారని ఎద్దేవా చేశారు. రోజుకో ఎపిసోడ్‌తో తెలంగాణ ప్రజలను తప్పు దోవ పట్టించి బదనాం చేయాలని చూస్తున్నారని ఆగ్రహించారు. ఈరోజు(బుధవారం) గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014కు ముందు ఫ్రూట్ మార్కెట్ కోసం కోహెడలో 178 ఎకరాలు కాంగ్రెస్ ఇచ్చిందని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఫ్రూట్ మార్కెట్‌ను ఎందుకు డెవలప్ చేయలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఐఏఎస్‌లను బెదిరించి రాత్రికి రాత్రి చీకటి జీవోలు తెచ్చారంటూ తీవ్ర ఆరోపణలు చేశారాయన.

### బీఆర్ఎస్ దరిద్ర పాలనపై ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

హరీశ్‌రావు కూడా ముఖ్యమంత్రి కావొచ్చని ఇది ప్రజల తీర్పుతోనేనని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2014, 2018లో మీరు ఇచ్చిన మేనిఫెస్టోను తన సోషల్ మీడియాలో రిలీజ్ చేద్దామని.. ఎంత మంది లైక్‌లు కొడతారో చూద్దామని అన్నారు. 70 శాతం హామీలను అమలు చేయని బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్‌ను బదనాం చేయాలని చూస్తోందని ఆగ్రహించారు. 2014లో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిన పార్టీ మీది కాదా? అని నిలదీశారు. బీఆర్ఎస్ దరిద్ర పాలనపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్: ఎంపీ లక్ష్మణ్


హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు.వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు.బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు.తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హెట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.


# కాళేశ్వరం, దేవాదుల నిర్వహణపై హరీశ్ సీరియస్.. మంత్రి ఉత్తమ్‌కు లేఖ

హైదరాబాద్,

కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి హరీశ రావు( తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి బహిరంగ లేఖ రాశారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పంపులు, మోటార్లు పాడైపోయేలా కావాలనే ఇలాంటి కుట్ర జరుగుతోందని ఆరోపించారు.భారీ నీటి పారుదల మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవని, వాటిని ఇష్టానుసారం స్టార్ట్-స్టాప్ చేస్తే తీవ్ర నష్టం తప్పదన్నారు. ఇలా పదే పదే ఆపడం వల్ల వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్లు పాడైపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విధంగా మోటార్లను పాడు చేయడం ఉద్దేశపూర్వకంగా జరుగుతోందా? గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఈ కుట్ర జరుగుతోందా? ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా? అని మాజీ మంత్రి ప్రశ్నించారు.చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని ఆయన లేఖలో పేర్కొన్నారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. ఇంజినీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్‌కు అనుగుణంగా పంపులను నిరంతరాయంగా నడపాలని డిమాండ్ చేశారు. 'మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ఈ ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దు' అని హరీశ్ రావు లేఖలో హెచ్చరించారు.



# భారత స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతర గీతం రూపకర్త,




ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో అగ్రగణ్యుడు బంకించంద్ర చటర్జీ వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి నివాళులు.

జి.మధుసూదన్ రెడ్డి గారు – దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే








వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ాాజ సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ ఎంపీ శ్రీ.మల్లు రవి గారు, రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ. వాకిటి శ్రీహరి గారు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ. చిన్నారెడ్డి గారు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) గారు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ. తూడి మేఘా రెడ్డి గారు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ. శివసేనారెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.




# చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు సమాచారం



రేపు అనగా 09-04-2026 , గురువారం రోజున ఉదయం 9:00 గంటలకు నకిరేకల్ పట్టణం సాయిబాబా మందిరం లో సీఎం రిలీఫ్ ఫండ్ షాది / ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం అనంతరం ఉదయం 10:00 గంటలకు చిట్యాల మున్సిపాలిటీలో వ్యవసాయ మార్కెట్ భవన శంకుస్థాపన కార్యక్రమం మహోత్సవానికి

విశిష్ట అతిథి :-

మన ప్రియతమ నాయకులు ప్రభుత్వ విప్,నకిరేకల్ నియోజవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ వేముల వీరేశం గారు

ముఖ్యఅతిథి :-

చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి శ్రీ నర్రా వినోద్ మోహన్ రెడ్డి గారు పాల్గొంటారుకావున ఆయా గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొనాలి అని మనవి.

......ఇట్లు......

మీ...గుడిపాటి లక్ష్మీనరసింహా

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు -- చిట్యాల

# నిర్భాగ్యురాలు జయలలిత -- జీవితం చెప్పిన గుణపాఠం

వెళ్ళిపోయింది... కానీ వెనుక వదిలిందేమిటి?

పెళ్లి లేదు

పిల్లలు లేరు

వారసులు లేరు

తన మాట తప్ప ఎవరూ వినని నియంతృత్వం

దురాశతో సంపాదించిన వేల కోట్లఎకరాల భూములు ఇవన్నీ చివరికి ఆమెతో వెళ్లాయా? లేదు!ప్రజల సొమ్ముతో ప్రజాపథకాలు చేసింది. కానీ తన సొంత ఆస్తి ఒక్క రూపాయి కూడా ప్రజలకు ఇవ్వలేదు

ఆమె సంపాదించిన ఆస్తుల సామ్రాజ్యం తిరునెల్వేలి -- 1197 ఎకరాలులి

వలజాపేట్ట -- 200 ఎకరాలు

ఒత్తుకొట్ట -- 100 ఎకరాలు

షిరుత్తవూర్ -- 25 ఎకరాలు

కాంచీపురం -- 300 ఎకరాలు

జీడిమెట్ల ద్రాక్షతోట -- 14.5 ఎకరాలు

కోడనాడ్ టీ ఎస్టేట్ -- 1600 ఎకరాలు ం బంగ్లాలు లి

వేదనిలయం (పోయస్ గార్డెన్) -- ?100 కోట్ల విలువైన ప్రాసాదం

కమర్షియల్ భవనాలు -- చెన్నై ు హైదరాబాద్

వెండి -- 800 కిలోలులి

బంగారం -- 28 కిలోలు

చీరలు -- 10,500లి

చెప్పులు -- 750 జతలు

వాచీలు -- 91లి

వాహనాలు -- టయోటా ప్రాడో, జీపులు, టెంపో ట్రావెలర్ మొదలైనవి

బినామీ ఆస్తులు ఇందులో లేవు!

ఇవన్నీ వదిలి... చివరికి ఏమయ్యింది?

ఒక శవవాహనం లో ప్రయాణించి, ఆరడుగుల పబ్లిక్ భూమిలో శాశ్వత స్థానం పొందింది తనకున్న వేల ఎకరాలు వదిలి వెళ్ళిన జీవితం --- ఇప్పుడు ఒక గుర్తుగా మాత్రమే మిగిలింది జీవిత పాఠం --- జయలలిత నుంచి మనకు ప్రాణం ఉన్నప్పుడు మనం పెద్దవాళ్ళమని



అనుకుంటాం, కానీ భగవంతుడు పిలిస్తే --- ఒక్క క్షణంలో అంతమవుతుంది వైద్యులు, సంపద, అధికారం, అనుచరులు --- ఏవీ చివరి క్షణంలో సహాయం చేయలేవు. కనీసం తులసి తీర్థం గొంతులో పోనివ్వని పరిస్థితి జయలలిత --- వారసులు లేకున్నా ఒక చిరస్మరణీయ పాఠం అయ్యిందిలి

మనకు ఇచ్చిన సందేశం

అహంకారం, కక్ష, స్వార్థం వదిలేయాలి.

మంచి మార్గంలో నడవాలి.

ఎదుటివారికి కష్టం కలగకుండా జీవించాలి.

చివరికి మనతో ఏదీ రాదు --- మన మంచితనం మాత్రమే శాశ్వతం

మరుజన్మ నిజమై --- ఈ ఆస్తులన్నీ తిరిగి దక్కుతాయా? కాదు... కొత్త జన్మలో కొత్త కథ మొదలవుతుంది.

జయలలిత పేరు మరువలేని పాఠం, ప్రబపంచానికి శాశ్వత జ్ఞాపకం

# భద్రగిరి మార్ట్ ను సందర్శించినఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్,



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ప్రత్యేక శ్రద్ధతో గిరిజనులకు ఆర్థికంగా చేయూత అందించడానికి నూతనంగా ప్రారంభించిన భద్రగిరి మార్ట్ కు వివిధ ఆర్గానిక్ నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి వచ్చే వినియోగదారులకు ఆ సరుకులకు సంబంధించిన వివరాలు మరియు ఉపయోగాలు తెలియజేసి కొనుగోలు చేసేలా చూడవలసిన బాధ్యత భద్రగిరి మార్ట్ లో పనిచేయుచున్న మేనేజర్ మరియు సిబ్బందిపై ఉందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.బుధవారం నాడు ఉదయం ఐ టి డి ఏ యూనిట్ అధికారులతో కలిసి భద్రగిరి మార్ట్ ను సందర్శించి మార్ట్ లో ఉన్న నిత్యవసర సరుకుల వివరాలు మరియు నిత్యవసర సరుకుల స్టాక్ ఎంట్రీ, వివిధ రకాల నిత్యవసర సరుకుల అమ్మకాలు జరిపిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఆర్గానిక్ మరియు సేంద్రియ పంటల ద్వారా గిరిజన రైతులు సరఫరా చేసే వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఎస్ హెచ్ జి, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలు సరఫరా చేసే నిత్యవసర సరుకులు మన్నికైనవి మాత్రమేతీసుకొనివినియోగదారులకు అందించాలని, భద్రగిరి మార్ట్ కు వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర నిత్యవసర సరుకులు ఆర్డర్ ను బట్టి సంబంధిత యజమానులు వారికి సంబంధించిన నిత్యవసర సరుకులు సరఫరా చేయగానే వెంటనే నాణ్యతను పరిశీలించి స్టాక్ ఎంట్రీ చేసి డిజైన్ గా ప్యాకింగ్ చేసిన తర్వాత వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. వినియోగదారులకు అందించే నిత్యవసర సరుకులు ఎం ఆర్ పిరేటుప్రకారమేవిక్రయించాలని, భద్రగిరి మార్ట్ లో పనిచేసే సిబ్బంది వినియోగదారులు ఇంకా ఏమైనా కొత్తగా ఆర్గానిక్ మరియు న్యూట్రిషన్కు సంబంధించిన నిత్యవసర సరుకులు కావాలనిఅడిగితేవాటికిసంబంధించినవివరాలుతెలుసుకొనిసంబంధితఅ ధికారులకుతెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్,ఏపీవో పవర్ వేణు,జేడీఎం హరికృష్ణ,జిసిసి మేనేజర్ జయరాజ్,ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ,భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి,సిబ్బంది శ్రీనివాస్,సాయి చంద్,కార్తీక్,ఝాన్సీ లక్ష్మి,నవ్య,భవ్య,భూదేవితదితరులు పాల్గొన్నారు.


# 2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సీఐ, ఎస్సై



నకిలీ పాస్ పోర్ట్ కేసులో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ సంపతి కనకయ్య, ఎస్సై సిద్దేశ్వర్, రూ" రెండు లక్షలు లంచం తీసుకుం టూ ఏసీబీ అధికారులకు మంగళవారం సాయంత్రం రెడ్ హండ్రెడ్ గా పట్టుబడ్డా రు. ఈ దాడులు మంగళ వారం సాయంత్రం ప్రారంభ మై అర్ధరాత్రి వరకు కొనసాగాయి, రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కేరళకు చెందిన ఒక వ్యక్తి ఫేక్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తో ప్రయాణించేందుకు ప్రయత్నిస్తూ ఇటీవల పట్టు పడ్డాడు శంషాబాద్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది, అతడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. కొద్దిరోజుల తర్వాత జైలు నుంచి అతడు రిలీజ్ అయ్యాడు, నేపథ్యంలో అతడు ప్రతి వారం పోలీస్ స్టేషన్కు హాజరవుతున్నాడు ఈ కేసులో ఛార్జ్ సీట్ ధాఖలు చేయడానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ కనుకయ్య ఎస్సై సిద్ధేశ్వర్,తో కలిసి బాధితుడి నుంచి 15 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మొదట 5 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది,మొదట విడుతగా రెండు లక్షలు ఇస్తానని చెప్పి బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్ర యించాడు. మంగళవారం సాయంత్రం ఔట్ పోస్టు స్టేషన్లో బాధితుడి నుండి రెండు లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్, ఆధ్వర్యంలో లంచగొండి పోలీస్ అధికా రులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# పైలట్ శిక్షణ విద్యార్థినిపై అత్యాచారం!

హైదరాబాద్ బేగంపేట లోని 'ఏవికన్స్ పైలెట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్'లో పైలెట్ కోర్సు అభ్యసిస్తున్న ఒక యువతిపై అదే సంస్థలో ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నసిముద్దీన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. జనవరి 2025 నుంచి శిక్షణ ఇస్తాననే సాకుతో ఆమెపై పలుమార్లు అత్యాచారం చేయడమే కాకుండా, ఆ దృశ్యాలను ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్‌కు దిగాడు. బాధితురాలు ధైర్యం చేసి బేగంపేట పోలీసులను ఆశ్రయించడంతో ఈ అరాచకం బయటపడింది. కేరళ రాష్ట్రానికి చెందిన నసిముద్దీన్‌కు దమ్మాయిగూడకు చెందిన మరో ఇన్‌స్ట్రక్టర్ సల్మాన్ కూడా సహకరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి ప్రధాన నిందితుడు నసిముద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నా రు. ఒకే సంస్థలో పనిచేస్తూ విద్యార్థినికి అండగా ఉండవలసిన వీరు క్రూరంగా వ్యవహరించి ఆమె జీవితంతో ఆడుకున్నారు. నరరూప రాక్షసులు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అనర్థదాయకం!

సామాన్యులకు ఎంతోకొంత ఊరటగానున్న ఆరోగ్యశ్రీ పథక సేవలను, రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం అనర్థదాయకం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను కలిపి హైబ్రిడ్ మోడ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీని రూపొందించాలని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అది జనాన్ని వైద్య ఆరోగ్య సేవలకు దూరం చేయడమే అవుతుంది. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు బీమా కంపెనీ ద్వారా కుటుంబానికి ఏడాదికి రూ.2.5 లక్షల వరకు, ఆపైన ఖర్చయితే ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు కవరేజ్ ఉంటుందన్నది ప్రచారానికి బాగానేవుంటుంది. దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న కుటుంబాలకు ఏడాదికి రూ.2 నుంచి 5లక్షల వరకు బీమా కవరేజ్‌ను అందిస్తామనీ ఇదంతా కలిపి యూనివర్సల్ హెల్త్ కవరేజి అని సర్కారు నమ్మబలుకుతోంది. రాష్ట్ర విభజన అనంతరం 2015-16ల్లో ఎపిఎల్ కుటుంబాలకూ హెల్త్ కవరేజి అని ప్రచారం చేసి ప్రీమియంలు కట్టించుకున్నారేకానీ ప్రజలకు లబ్ధి చేకూరిన దాఖలాల్లేవు. తాజా పథకం ద్వారా 3257 రకాల వైద్య సేవలు అందజేస్తారని, ప్రతి రోగికి ఒక క్యూఆర్ కోడ్ ఇచ్చి అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్న అమాత్యుల మాట నీటిమీద రాతగానే మిగిలిపోవచ్చు. రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించగా తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల కళాశాలలో అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు నైపుణ్యానికి, నాణ్యతకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయి. ప్రైవేటు యాజమాన్యాలు మెరిట్ పక్కనబెట్టి సంపన్నులకే సీట్లు ఇస్తాయి కనుక పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్యవిద్యకు దూరం అవుతారు. వ్యాపార దక్పథం ముందుకు వచ్చి పేదలకు వైద్యం అందుబాటులో లేకుండా పోతుంది. వైద్య ఆరోగ్య రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండడం సరైనదని అనేక దేశాల్లో నిరూపితమైంది. యుకె, నెదర్‌ల్యాండ్స్ ఇంకొన్ని స్కాండినేవియన్ దేశాల్లో ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నడుస్తోంది.




ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే! ప్రభుత్వ వైద్యం బలపడి ఉచితంగా అందిస్తేనే అది సాధ్యమవుతుంది. ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీలు వ్యాపారం చేస్తాయే కానీ సేవ చేయవు. అనర్థదాయకమైన ఈ నిర్ణయాలను ఉపసంహరించుకొని ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ఆరోగ్య సేవలను కొనసాగించాలి. సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజీల్లో ఉన్న రిజర్వేషన్ సీట్లలో సగం సీట్లను లక్షలకు అమ్ముకునే జిఓ 107, 108ని రద్దు చేయాలి. ఇదిలావుండగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉల్లంఘించి ప్రైవేటు పంప్డ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టుకు అనుమతులిచ్చిన ప్రభుత్వం గురువారంనాటి క్యాబినెట్ సమావేశంలో వాటి సామర్థ్యం పెంచడం, నీటి కేటాయింపులను కూడా చేయడం దారుణం. జలవనరుల శాఖ మార్గదర్శకాలు, లభ్యతకు అనుగుణంగా కేటాయింపులకు ఆమోదం తెలిపామని చెబుతున్నా ఆచరణలో నదుల్లోని నీటిని విద్యుత్ ప్రాజెక్టులే పొందుతాయి కనుక దిగువనున్న ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కడప జిల్లా కొండాపురం మండలంలో చింత గ్రీన్ ఎనర్జీ కొప్పోలు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు ఏకంగా గండికోట రిజర్వాయర్‌ను లోయర్ రిజర్వాయర్‌గా ఉపయోగించడానికి ఆమోదం తెలపడం ప్రమాదకరం. గత వైసిపి ప్రభుత్వ పెద్దలు లంచాలు బొక్కి ఒప్పందాలు చేశారని అమెరికాలో కేసులు వచ్చిన సెకి చేసిన సత్యసాయి జిల్లా ముత్తుకుంట గ్రామంలో రూ.800 కోట్ల ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపడం ద్వారా ఇప్పుడు కూడా గత పాలకుల విధానాలే కొనసాగుతున్నాయని చెప్పడమే అవుతుంది. సామాన్యులకు అందే వైద్య ఆరోగ్య సేవలను వారికి దూరం చేసి అదాని అంబానీ వంటి కార్పొరేట్లకు కాసులు కురిపించే విధానాలను ప్రభుత్వం విడనాడాలి. అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే రాష్ట్ర ప్రజలకు హాని జరగడమేగాక ప్రభుత్వానికి కూడా రాజకీయంగా చేటు కలగవచ్చు

## ఎగుమతిదారులకు ప్రోత్సాహకాలు..!

### యుఎస్ టారిఫ్‌ల వేళ కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ :**

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ట్రంప్ టారిఫ్‌లతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే.



ఈ నేపథ్యంలోనే భారత ఎగుమతిదారులకు మద్దతునిచ్చేలా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టనుందని రిపోర్టులు వస్తోన్నాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తోందనే అక్కసుతో భారత్‌పై ట్రంప్ 50 శాతం టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఈ అధిక టారిఫ్‌ల వల్ల వస్త్రాలు, జౌళి ఉత్పత్తులు, ఆభరణాలు, రత్నాలు, వ్యవసాయ, మత్స్య సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోన్న నేపథ్యంలో కేంద్రం ప్రోత్సాహక చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా చిన్న ఎగుమతిదారులు ఎదు ర్కొంటున్న ద్రవ్య పరిమితులను పరిష్కరించాలని కేంద్రం యోచన. అదే విధంగా కంపెనీలపై నిర్వహణ భారం తగ్గించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఎగుమతులకు సంబంధించిన రంగాల్లో ఉద్యోగ భద్రతను కల్పించడం, ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను అన్వేషణకు మద్దతునిచ్చేలా కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని సమాచారం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా దాదాపు 20 శాతంగా ఉంది.

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

2.15 శాతం వాటా విక్రయం

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

# కంపెనీలు జిఎస్‌టి ఫలాలను బదిలీ చేయాలి

### ప్రతీ రూపాయి వినియోగదారుడికి చేరాలి వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్

**న్యూఢిల్లీ :**

జిఎస్‌టి కౌన్సిల్ తగ్గించిన పన్ను రేట్లను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆదా అయిన ప్రతీ రూపాయిని వినియోగదారులకు అందించాలన్నారు. అదే విధంగా దేశీయ ఉత్పత్తులకు ఎక్కువ ప్రచారం కల్పించాలని సూచించారు. భారతీయుల కష్టార్జితంతో ఇక్కడి భూమిలో పండిన ఉత్పత్తులకు మద్దతును అందించాలన్నారు. స్వదేశీ ఉత్పత్తులు దేశంలోని ప్రతీ మూలకు చేరినప్పుడు అవి ఆర్థిక విలువతో పాటు దేశ స్వావలంబనను సూచిస్తాయన్నారు. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శ్లాబులకు పరిమితం చేస్తూ బుధవారం జిఎస్‌టి కౌన్సిల్ తీర్మాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పియూష్ గోయల్ తగ్గిన రేట్లను వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలకు, విక్రేతలకు సూచించారు.

### రుణాల విస్తరణకు డిమాండ్ : ఎస్‌బిఐ ఛైర్మన్

జిఎస్‌టి కౌన్సిల్ పన్ను రేట్లను 5 శాతం, 12 శాతానికి పరిమితం చేయడం పరోక్ష పన్ను సంస్కరణల్లో ఒక మైలురాయి అని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అన్నారు. గతంలో 12 శాతం, 18 శాతం పన్ను విధించబడిన గృహోపకరణాలు ఇప్పుడు 5 శాతంలోకి వచ్చాయన్నారు. ఇది తక్కువ ఆదాయం కలిగిన వారికి ఉపశమనం అందిస్తుందన్నారు.. ఎక్కువ వినియోగ శక్తితో, డిమాండ్, రుణ విస్తరణ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదం చేయనుందని సిఎస్ శెట్టి అన్నారు. బీమా రంగం తక్కువ ప్రీమియంతో మెరుగైన రక్షణ కవరేజీ సహా బీమా వినిమయం విస్తరణకు దోహదం చేయనుందన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జిడిపి వృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.

### నిర్మాణ వ్యయం తగ్గనుంది : అన్‌రాక్

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిలో మార్పులు చేస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా రియల్ ఎస్టేట్‌కు ఊతం లభించనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. నిర్మాణ రంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబులను మార్చడం ద్వారా ముడి సరుకుల వ్యయం తగ్గనుందని ఆన్‌రాక్ గ్రూప్ ఛైర్మన్ అనుజ్ పూరి పేర్కొన్నారు. సిమెంట్‌పై పన్నులు తగ్గడం ద్వారా నిర్మాణ వ్యయం 3-5 శాతం వరకు తగ్గనుందన్నారు.





RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

### ప్రభావం చూపని జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు

**ముంబయి :**

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబుల తగ్గింపు మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలహీనతలు, అమెరికా టారిఫ్‌ల భయాలు ఇప్పటికీ ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. జిఎస్‌టి శ్లాబులను 5, 12 శాతాలకు తగ్గించడం ద్వారా మార్కెట్లు పరుగులు పెడతాయని ప్రభుత్వ వర్గాలు ఊహించినప్పటికీ.. ఆచరణలో భిన్నంగా ట్రేడింగ్ అవుతోన్నాయి. గురువారం, శుక్రవారం సెషన్‌లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పడిపోతూ చరిత్రలోనే ఎప్పుడూ లేని కనిష్ట స్థాయి 88.27కు దిగజారింది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు మిశ్రమంగా నమోదయ్యాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 7.25 శాతం తగ్గి 80,710.76 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,641 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లోనూ సెన్సెక్స్ 150 పాయింట్ల ర్యాలీతో సరిపెట్టుకుంది. వారాంతం సెషన్‌లో బిఎస్‌ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండిస్ట్రీస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ షేర్లు అధికంగా నష్టపోయాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.20 శాతం, స్మాల్ క్యాప్ 0.19 శాతం చొప్పున పెరిగాయి. ఆటో రంగం 1.125 శాతం, లోహ రంగం 0.68 శాతం, మీడియా 0.59 శాతం చొప్పున పెరగ్గా.. ఐటి రంగం ఏకంగా 1.44 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఎఫ్‌ఎంసిజి 1.42 శాతం, రియాల్టీ 1.16 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.



## పేదలు కలలుగన్న తెలంగాణ ఇదే!





అన్వేషనేత్రం ప్రతినిధి

పెందింటి పెద్దవ్వతో కలిసి ప్రభుత్వ సన్నబియ్య అన్నాన్ని రుచి చూసిన ఎమ్మెల్యే! కలెక్టర్!
సన్నబియ్యం పంపిణీ పేదల ఆత్మగౌరవ పథకం!
పేదింట్లో పెద్ద కొడుకులా సీఎం రేవంత్ రెడ్డి గారిని పేదలు దీవిస్తున్నారు...
అన్నదాత సుఖీభవ అంటూ ఆశీర్వదిస్తున్నారు...
"ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి"

రాయపర్తి మండలం: కోలన్ పల్లి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వెళ్తు ఒక పేదింటి పెద్దవ్వ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, వరంగల్ కలెక్టర్ గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారు... పెద్దవ్వ ప్రభుత్వ సన్నబియ్యంతో వండిన మధ్యాహ్న సహా పంక్తి భోజనం చేసి, పెద్దవ్వ అన్నదాత సుఖీభవ అంటూ సీఎం గారిని ఆశీర్వదించారు. పేదింటి పెద్దవ్వ వండిన భోజనం బాగుందని... పేదింటి పెద్ద కొడుకులా సీఎం రేవంత్ రెడ్డి గారిని పేదలు దీవిస్తున్నారని ఎమ్మెల్యే గారు అన్నారు.

"సంక్షేమానికి చిరునామా కాంగ్రెస్ ప్రభుత్వం!!"





ఈరోజు జనగామ జిల్లా దేవురుప్పల మండలం కోల్కొండ గ్రామ వాస్తవ్యులు ముత్యాల కుమారస్వామి ( టీచర్) గారి తల్లి గారైన ముత్యాల చిన్న మల్లమ్మ గారి దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలు గటించిన ఆమె చేసిన మంచి పనులు గురించి మాట్లాడము జరిగినది ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ గారు మరియు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట చీకట్ల సత్తయ్య బొమ్మన బోయిన కుమార్, మంగళపల్లి సోమయ్య, మిట్ట బిక్షపతి, కన్నె రామ్మూర్తి మరియు గుండెకారి శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించడం జరిగింది.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇంకా ఉన్నతమైన పదవులు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గాడ్ బ్లెస్ యు అన్న గారు ????????

కందుకూరి
నాగేశ్వరావు గారు
మాదిగ సూర్యాపేట
జిల్లా ఉపాధ్యక్షులు



# ఎస్సీల సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ

అన్వేషనేత్రం ప్రతినిధి



తుంగతుర్తి క్యాంప్ ఆఫీసులో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారిని కలిసి ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం నియోజకవర్గ ఇన్చార్జి సూరయ్య ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పల్లెటిలి లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన ఎమ్మెల్యే గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమ పథకాలు అమలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సాయం తక్షణమే అందించాలని ఎస్సీ కార్పొరేషన్ నిధులు కార్పొరేషన్ శాఖకు 15 వేల కోట్లు కేటాయించి సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాలు సాగు భూమిని కేటాయించాలి జీవో నెంబర్ 58 59 ప్రకారం పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కు కల్పించాలని పేర్కొన్నారు. కార్మికులు గుర్తింపు పారిశుద్ధ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి 20000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ జిల్లా నాయకులు ఆకారపు వెంకన్న కొమ్ము సోమన్న పానుగంటి నగేష్ ఆకారపు రాములు కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు ఖాయం

నాడు ఇక్కడ పాదయాత్ర చేపట్టి ప్రజల గోడు విన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి అభినందనలు
ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పరిపాలన
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన కర్తవ్యం
తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో మరోసారి అధికారంలోకి వస్తాం

## నాగుల్ మీరా త్వరగా కొలుకోవాలి

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నాగుల్ మీరా త్వరగా కొలుకోవాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కెటి అన్నారం గ్రామంలో గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నాగులమీరాను ఆయన పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, సర్పంచ్ కురెల్లి శరభచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిదల ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి భీమిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, సీనియర్ నాయకులు వల్లమల్ల నారాయణ, కోడిదెల వెంకట్ రెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, వార్డు సభ్యులు ముస్కు ప్రశాంత్, కోడిదల శ్రీనివాస్ రెడ్డి, పెద్దామామ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

















# ప్రభుత్వ సంకల్పానికి ఇది మరో ముందడుగు..









నల్లగొండ టౌన్:-అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా మాన్యంచల్కలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రారంభించారు.. ప్రజలకు నాణ్యమైన,సమయానుకూల వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది మరో ముందడుగు..ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి..ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నది అంతే కాకుండా నూతనంగా నల్లగొండ కార్పొరేషన్ పట్టు బట్టి తెచ్చుకోవడం ఎంతోసుభపరిమాణంఈ కార్పొరేషన్ లో విశాలామైన రోడ్లు డ్రయ్నేజీ వ్యవస్థ ను పటిష్టంచేసి అన్ని వర్గాల అన్ని మతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చూసుకునే బాధ్యత నాది మీకు అందుబాటులో కార్పొరేషన్ చేర్మెన్ బుర్రి చైతన్య రెడ్డీ ఇంకా కొంతమంది నాయకులు అందుబాటులో ఉంటారు .

## ప్రత్యేక ధన్యవాదాలు.

నల్లగొండ జిల్లా

నేరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలానికి సంబంధించిన 11 గ్రామాలను జీవో ఎంఎస్ నెంబర్ 22 ద్వారా, చిట్యాల వ్యవసాయ మార్కెట్లో కలుపుతూ...వ్యవసాయ మార్కెట్ పరిధిని విస్తరింపజేసిన...., ప్రభుత్వవిప్, నకిరేకల్ శాసనసభ్యులు, గౌరవ " "శ్రీ వేముల వీరేశం" అన్నగారికి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున మరియు రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు.
శ్రీమతి గాదే గీత, అడ్వకేట్ ఢ కాంగ్రెస్ నాయకురాలు.



# రైతులకు సులభంగా,పారదర్శకంగా సేవలు






నల్లగొండ నియోజకవర్గం:-అన్వేషనేత్రం ప్రతినిధి

నల్లగొండ మండలంలోని జి.చెన్నారం గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రారంభించారు..రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర అందించడంతో పాటు,మధ్యవర్తుల సమస్యలు లేకుండా నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది..ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు సులభంగా,పారదర్శకంగా సేవలు అందుబాటులోకి రానున్నాయి..రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి రైతుల కోసం పనిచేస్తూ,వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటోంది..ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెంద్రశేఖర్ ఎమ్ ఎల్ సి శంకర్ నాయక్ జాయింట్ కలెక్టర్ మరియు అధికారులు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు



18 న జరిగే తెలంగాణ ఉద్యమ కారుల సదస్సు కు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని కలిసి ఆహ్వానించించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్.తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చారు.18 న జరిగే సదస్సు ముఖ్య అతిథిగా పొన్నం ప్రభాకర్ గారు హాజరు అవుతున్నారు.మిత్రులారా అందరూ పొన్నం గారి ఫోటో పెట్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేయండి






# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ కట్టుబాటు.. గత నిర్లక్ష్యానికి ముగింపు




అన్వేషనేత్రం ప్రతినిధి

గత పది సంవత్సరాలుగా ఉప్పల్ నియోజకవర్గం మరియు నాచారం డివిజన్‌ను అప్పటి బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు పూర్తిగా నిర్లక్ష్యం చేసి, వివక్షకు గురిచేసిన విషయం ప్రజలందరికీ తెలిసిందే. ఈ కాలంలో ప్రజల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడంలో వారు పూర్తిగా విఫలమయ్యారు.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు, నాచారం డివిజన్ ప్రజలు ఈరోజు కూడా ఒక ప్రశ్న అడుగుతున్నారు ---

"పది సంవత్సరాల్లో మా ప్రాంతానికి ఎందుకు అభివృద్ధి చేయలేదు? ఎందుకు ఒక్క పైసా నిధులు తీసుకురాలేదు?"ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బి ఆర్ఎస్ నాయకులపై ఉంది.

ఇప్పుడేమో పరిస్థితి పూర్తిగా మారింది.

గౌరవ ముఖ్యమంత్రి =వఋుత్ష్ర =వ౭౭ఎ గారి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తోంది. అదే దిశలో ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ మందు మూల పరమేశ్వర్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతోంది.పది సంవత్సరాల వెనుకబాటుతనాన్ని సరిదిద్దుతూ, కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి నాచారం డివిజన్‌తో పాటు ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు అవుతున్నాయి. రోడ్లు, మౌలిక వసతులు, ప్రజల అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజల తరఫున, నాచారం డివిజన్ ప్రజల తరఫున


గౌరవ ముఖ్యమంత్రి =వఋుత్ష్ర =వ౭౭ఎ గారికి మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గౌరవనీయులైన శ్రీ మందమూల పరమేశ్వర్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ఇట్లు,
హెచ్.ఆర్. మోహన్
అధికార ప్రతినిధి
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ



టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు పాలకుర్తి శాసన సభ్యురాలు గౌరవనీయులు ఝాన్సీ-యశస్విని రెడ్డి గార్ల ఆదేశాల మేరకు గత ఆరు రోజుల క్రితం మా యొక్క మురిపి రాల గ్రామానికి చెందినటువంటి చేగురు యాకయ్య గారి తల్లి ఆయన చేగురి లచ్చమ్మ గారు చనిపోవడంతో వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేసిన స్థానిక సర్పంచ్ పెదగాని నాగరాజు గౌడ్ ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కుక్కల మహేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు, పార్టీ,కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నియోజక వర్గ పరిధిలోని వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు









అన్వేషనేత్రం ప్రతినిధి

1)కేతేపల్లి మండలానికి చెందిన మెంటబోయిన వెంకన్న కుమారుడి వివాహానికి హాజరై నూతవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి....2)చిట్యాల మండలం వెలిమినేడు గ్రామనికి చెందిన కూరకుల రమేష్ కుమార్తె వివాహానికి హాజరై నూతవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి..3)రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి మారసాని నరసింహ కుమార్తె వివాహానికి హాజరై నూతవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి...4) నార్కట్ పల్లి మండలం గుమ్మల బావి గ్రామనికి గట్టుపల్లి చలపతి కుమారుని వివాహానికి హాజరై నూతవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన...ఎమ్మెల్యే గారు




బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ దోపిడీకి గురైందని ఇప్పుడు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుంటుంటే అప్పుడు ఆయన ప్రేక్షక పాత్ర వహించారు.అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నా బి ఆర్ ఎస్ పార్టీ కోసం పని చేసినారు కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయ లేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటూ, బీఆర్ఎస్‌కు లాభం కలిగించేలా బీజేపీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారు.ఇకనైనా
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి సి ఎమ్ రేవంత్ రెడ్డీ అభినందించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి కిషన్ రెడ్డీ అత్యదిక నిధులు తెప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని కోరుకుంటున్నాను

శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు,
ఎంపీ భువనగిరి.



నకిరేకల్ నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులకు మరియు మున్సిపాలిటీ, ప్రజాప్రతినిధులకు నాయకులకు అందరికీ తెలియజేయునది ఏమనగా :-
రేపు అనగా తేది 09-04-2026 (గురువారం) నాడు ఉదయం 09:00 గంటలకు నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయం మందిరంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో మన ప్రియతమ నేత ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొంటారు..లబ్దిదారుల యొక్క వివరాలు మీ మండల పార్టీ అధ్యక్షుల వద్ద కలవు, కావున లబ్దిదారులు మీ వివరాలు తీసుకొని సకాలంలో హాజరుకాగలరు..పేద ప్రజల గుండెల్లో గుడి కట్టిన
దేవుడు మీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం జయ్ జై కాంగ్రెస్ జయ్ జై వీరన్న
ఇట్లు
ప్రభుత్వ విప్, కార్యాలయం, పన్నాలగూడెం నకిరేకల్..

# బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతును విజయవంతం చేయండి :జూపల్లి కృష్ణారావు

పిడమర్తి రవితో కలిసి గోడపత్రిక విడుదల చేసిన మంత్రి జూపల్లి



అన్వేషనేత్రం ప్రతినిధి

ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు విజయవంతం చేయాలని సంబంధించిన పోస్టర్ని ఎక్సైజ్ పర్యాటక మరియు సంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం నిబద్ధత పనిచేస్తుందని అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగానే పది పేదవారికి ప్రజా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో బషీర్ బాగ్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు ను రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పిడమర్తి రవి మాట్లాడుతూ ఏప్రిల్ 14న సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతును ప్రారంభిస్తున్నామని రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, తెలంగాణ మహిళా జాగృతి అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి, నాయకులు దేవరకొండ నరేష్, బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, రమేష్, ఆసిఫ్, మల్లికార్జున్, మల్లేష్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమములో భాగంగా ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారిని కలిసి ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్య మాదిగ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ చీమలపాటి వెంకటయ్య జిల్లా నాయకులు పరంగీ రంజిత్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు అందుగుల లక్ష్మణ్ కొండేటి మధు ఏర్పుల వెంకన్న ఎడ్ల నాగరాజు పాలడుగు క్రాంతి మరియు వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇంకా ఉన్నతమైన పదవులు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు గాడ్ బ్లెస్ యు అన్న గారు ????????


సూర్యాపేట జిల్లా
వీ=హా కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ




జయహో భారత రాజ్యాంగమా వర్ధిల్లాలి నిప్పులాంటి నిజాలు, ధర్మం , న్యాయం, మన పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఉన్నంత కాలం ఏనాటికైనా ఈనాటి కయినా వర్ధిల్లుతూనే ఉంటాయి
జయ్ జై భీమ్ జై జయ్ మంద కృష్ణన్న పద్మశ్రీ మాదిగ

మీ డాక్టర్ జి బి ఎం

## హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.




మాదిగ హక్కుల సాధన కోసం పోరాడుతున్న మా ప్రియతమ నాయకులు వీ=హా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాసి మోహన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశిస్తున్నాము!"
"సమాజంలో మార్పు కోసం నిరంతరం శ్రమిస్తున్న ధీశాలి, మీ నాయకత్వంలో మా ప్రయాణం మరింత బలపడాలని కోరుకుంటున్నాము."
"సమసమాజ స్థాపన కోసం కృషి చేస్తున్న మా నాయకులకు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ..."
"మహనీయుల ఆశయాల సాధనలో ముందుండే మీకు

మేడి పాపన్న మాదిగ ఆల్ ఇండియా కార్యవర్గం తరుపున
జన్మదినోత్సవ శుభాకాంక్షలు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం



నల్లగొండ జిల్లా:-

నల్లగొండ నియోజకవర్గం కనగల్ మండలంలో రైతులకు మద్దతుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రారంభించారు..రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది..మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి,వారికి న్యాయం చేయడం లక్ష్యంగా ఈ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి..రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని,వారి శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు..ఈ కార్యక్రమంలో



కలెక్టర్ గారు అధికారులు రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# సంజు శాంసన్ కు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మద్దతు

ఐపీఎల్ 2026 సీజన్లో సీఎస్కే తరఫున ఆడుతున్న సంజు శాంసన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన సంజు శాంసన్.. ఇప్పటివరకు ఆడిన రెండు ఇన్నింగ్స్‌లలో కేవలం 6, 7 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన ప్లేయర్ ఇలా వరుసగా విఫలమవ్వడంతో అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అయితే జట్టు హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాత్రం తమ ఆటగాడికి పూర్తి మద్దతుగా నిలిచారు. మీడియా సమావేశంలో సంజు శాంసన్ ఫామ్ గురించి అడిగిన ప్రశ్నపై స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందిస్తూ.. విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. " టీ20 క్రికెట్లో ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు సాధించడం సాధ్యం కాదు. సంజు శాంసన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. నెట్స్‌లో సంజు అద్భుతంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల ఆధారంగా సంజు శాంసన్ సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయలేం. ఒక్కసారి అతను ఫామ్ అందుకుంటే మ్యాచ్ విన్నర్‌గా నిలుస్తాడు. కాబట్టి సంజు శాంసన్ ఫామ్ గురించి మాకు ఎలాంటి ఆందోళన లేదు" అని స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. గణాంకాలను పరిశీలిస్తే.. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సంజు శాంసన్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఈ స్టేడియంలో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో సంజు శాంసన్ కేవలం 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ సంజు శాంసన్ సగటు 11 కాగా.. స్ట్రైక్ రేట్ 100గా ఉంది. ఐపీఎల్‌లో కనీసం 5 ఇన్నింగ్స్‌లు ఆడిన స్టేడియాల్లో సంజు శాంసన్‌కు ఇదే అత్యల్ప సగటు కావడం గమనార్హం. అయినప్పటికీ.. సీజన్లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయని.. సంజు శాంసన్ ఖచ్చితంగా పుంజుకుంటాడని సీఎస్కే యాజమాన్యం ధీమా వ్యక్తం చేస్తోంది. గత సీజన్లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్.. ఈ సీజన్లో కూడా ఆరంభంలోనే వరుసగా రెండు ఓటములను చవిచూసింది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన సీఎస్కే.. ఇప్పుడు తన తదుపరి మ్యాచ్‌లో ఢిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీతో తలపడనుంది. ఆదివారం జరగబోయే ఈ కీలక పోరులోనైనా సంజు శాంసన్ ఫామ్‌లోకి వచ్చి జట్టుకు తొలి విజయాన్ని అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.


## ఐపీఎల్‌లో పోటీ అత్యంత

# కఠినంగా ఉంటుంది

## ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్దనే

**ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్దనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది.**

ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.'పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.'అని మహేల జయవర్ధనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు విజేతగా నిలవగా.. కేకేఆర్ మూడు టైటిల్స్ అందుకుంది. రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), డెక్కన్ ఛార్జర్స్, గుజరాత్ టైటాన్స్ ఒక్కో టైటిల్ గెలిచాయి.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



## అట్లీ, అల్లు అర్జున్ మూవీ

# పోస్టర్ విడుదల

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.



# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ

'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామి సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది.టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷-లాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.



## అవును పెళ్లయ్యింది..

# ..నలుగురు పిల్లలు

కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434